TELANGANA CAPITAL

# తెలంగాణ క్యాపిటల్

నిజం.. నిజాయితీ.. నిబద్ధత

TELANGANA CAPITAL NEWS

www.telanganacapitalnews.com

హైదరాబాద్ | సంపుటి : 1 సంచిక: 32 | శనివారం, మే 11, 2024 | కంప్లమెంటరీ కాపీ | పేజీలు : 4

దేశాన్ని పరిరక్షించడమే

## ఇండియా కూటమి లక్ష్యం



2లో...

- రాజ్యాంగ రక్షణె కాంగ్రెస్ తమ ప్రధమ లక్ష్యం
- ప్రభుత్వరంగ సంస్థలను మిత్రులకు కట్టబెట్టిన మోడీ
- మోదీ తెలంగాణ కోసం ఏం చేశారో చూపించాలి
- నల్లగొండ ప్రచార సభలో కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే

నల్గొండ,మే10: దేశాన్ని పరిరక్షించడమే ఇండియా కూటమి లక్ష్యమని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే వ్యాఖ్యానించారు. ఈ ఎన్నికలు భారత రాజ్యాంగాన్ని రక్షించేందుకు, రాజ్యాంగాన్ని తీసివేసే బీజేపీకి మధ్య జరుగుతున్న ఎన్నికలని తెలిపారు.




## దేశం కోసం బీజేపీ గెలవాల్సిందే

2లో...

- పౌరస్మృతి, 370 వ్యతిరేకులు ఎగిరిపోవాల్సిందే - పటిష్ట భారత్ నిర్మాణమే మా లక్ష్యం
- గత పదేళ్లుగా అనేక రంగాల్లో విజయం సాధించాం - సనాతన సంస్కృతికి వారసత్వానికి భారత్ నిలయం - కాంగ్రెస్ హయాంలో బాంబుల మోతలు వినిపించేవి - వాటిని లేకుండా ప్రజలు స్వేచ్ఛగా తిరిగేలా చేసాం - కాంగ్రెస్‌కు ఫారిన్ లెన్స్‌తో చూడడమే అలవాటు
- తెలంగాణకు ఉజ్వల భవిష్యత్‌ను ఇస్తాం - ఎల్బీ స్టేడియంలో ఫినిషింగ్ టచ్ ఇచ్చిన ప్రధాని మోడీ



ఉమ్మడి పాలనకన్నా

## కేసీఆర్ ద్రోహమే ఎక్కువ

పాలమూరు ప్రాజెక్టులను
పడావు పెట్టిన ఘనుడు
ఎంపిగా ఎన్నుకుంటే ద్రోహం చేసి
పోయాడు
మోడీ అవినీతి పరులను పక్కన
పెట్టుకుని నీతి వాక్యాలా..?
డికె అరుణ అవినీతి
గురించి ప్రజలకు బాగా తెలుసు
షాద్‌నగర్ ప్రచారంలో
సిఎం రేవంత్ రెడ్డి విమర్శలు

2లో...

మరి కొన్ని జిల్లాల పేరు మార్చనున్న

## యూపీ సీఎం...!



2లో...

- అక్బర్‌పూర్, అలీగఢ్ సహా పలు జిల్లాల పేరు మార్పుకు సంకేతాలు
- ఈ పేర్లతో ఇబ్బందులంటూ ఇటీవల సీఎం అధికారిక ప్రకటన
- జిల్లా పేర్ల మార్పునకు పలు వర్గాల నుంచి డిమాండ్లు

## మేడిగడ్డ దెబ్బతినడానికి కారణమెవరో చెప్పండి

- తెలంగాణను వివరాలు కోరిన ఉత్తరాఖండ్
- ఉత్తరాఖండ్‌లో ఓ ప్రాజెక్టుకు టెండర్ వేసిన ఎల్ అండ్ టీ
- తాము చేసిన ప్రాజెక్టుల్లో వైఫల్యం లేదని పేర్కొన్న ఎల్ అండ్ టీ మేడిగడ్డను ప్రస్తావించిన ఎల్ అండ్ టీ
- మేడిగడ్డ దెబ్బతినడానికి కారణాలు కావాలని తెలంగాణను కోరిన ఉత్తరాఖండ్

2లో...





2లో...

## మే 13న ఎన్నికలు...

- హైదరాబాద్ నుంచి ఏపీకి పెరిగిన రష్
- మరో రెండ్రోజుల్లో ఏపీలో సార్వత్రిక ఎన్నికలు
- సొంత ఊర్లకు పయనమైన వలసజీవులు
- హైదరాబాద్ నుంచి ఏపీకి బస్సులు, రైళ్లు
- గత వారం రోజులుగా రిజర్వేషన్లు ఫుల్



2లో...


## నీ ప్రభుత్వాన్ని గద్దె దించింది నేనే..!

- నువ్వు మాట్లాడితే సెక్యులర్... నేను మాట్లాడితే మతతత్వమా?
- కేసీఆర్‌పై బండి సంజయ్ ఫైర్
- నీ గడీలు బద్దలు కొట్టింది... మెడలు వంచింది... . ఫామ్ హౌస్ నుంచి గుంజుకొచ్చి నిలబెట్టింది తానేనని వ్యాఖ్య
- 80 శాతం ఉన్న హిందువుల గురించి మాట్లాడకుండా 20 శాతం ఉన్న ముస్లింల గురించి కేసీఆర్ మాట్లాడారని ఆగ్రహం
- కరీంనగర్‌లో చేసిన వ్యాఖ్యలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్

ప్రజ్వల్ రేవణ్ణ లైంగిక దౌర్జన్యాల

## కేసులో మరో ట్విస్ట్..?!

- కర్ణాటక ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణపై బలవంతంగా కేసు పెట్టించారన్న మహిళ
- గురువారం మహిళ చెప్పిన విషయాన్ని మీడియాతో పంచుకున్న జాతీయ మహిళా కమిషన్
- సిట్ దర్యాప్తుపై హెచ్ డీ కుమారస్వామి మండిపాటు
- పోలీసు అధికారులు బాధితులను బెదిరిస్తున్నారని ఆగ్రహం



బెంగుళూరు, మే, 10: కర్ణాటక ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణ లైంగిక దౌర్జన్యం కేసులో తాజాగా మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. పోలీసులమని చెప్పుకుంటూ కొందరు తనతో బలవంతంగా రేవణ్ణపై కేసు పెట్టించారని బాధిత మహిళ ఒకరు ఆరోపించడం సంచలనంగా మారింది. మహిళ ఆరోపణల విషయాన్ని జాతీయ మహిళా కమిషన్ స్వయంగా గురువారం ప్రకటించి ంది. ఈ నేపథ్యంలో కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి, జేడీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు హెచ్ డీ కుమారస్వామి గురువారం మండిపడ్డారు. కేసును దర్యాప్తు చేస్తున్న ప్రత్యేక దర్యాప్తు బృందం బాధితులను బెదిరిస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి అనుకూలంగా ఫిర్యాదులు చేయకపోతే వ్యభిచారం కేసులు పెడతామంటూ సిట్ ఆఫీసర్లు బాధితులపై బెదిరింపులకు దిగుతున్నారని మాజీ సీఎం ఆరోపించారు. "కిడ్నాప్ చెర నుంచి కాపాడిన మహిళల్ని మీరు ఎక్కడ దాచారు? వారిని కోర్టులో ఎందుకు ప్రవేశపెట్టడం లేదు? బాధితుల ప్రైవేటు వీడియోలను ఇలా అందరికీ పంచడాన్ని మీరు సమర్థిస్తున్నారా?" అని రెవెన్యూ మంత్రి కృష్ణబైరె గౌడను కుమారస్వామి ప్రశ్నించారు. తాను ప్రజ్వల్‌ను సమర్థించట్లేదని ఆయన స్పష్టం చేశారు. "ప్రతి ఒక్కరూ చట్టాన్ని గౌరవించాల్సిందే. దోషులకు శిక్ష పడాల్సిందే. హెచ్‌డీ దేవెగౌడకు నలుగురు కుమారులు, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. మా అందరికీ ఎవరి కుటుంబాలు, వ్యాపారాలు వారికి ఉన్నాయి. నేను అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఒకసారి మాత్రమే హాసన్ జిల్లాకు వెళ్లాను" అని ఆయన అన్నారు. మరోవైపు, సిట్ దర్యాప్తును కర్ణాటక హోం మంత్రి జి.పరమేశ్వర సమర్థించారు. ప్రత్యేక దర్యాప్తు బృందం సమర్థవంతంగా కేసును దర్యాప్తు చేస్తోందని అన్నారు. జేడీఎస్ ఆరోపణలపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించాల్సిన అవసరం లేదన్నారు. "ప్రతి ఒక్కరికీ నేను సమాధానం చెప్పలేను.

## తెరుచుకున్న కేదార్‌నాథ్ ఆలయం

వేద పండితుల మంత్రోచ్చారణ మధ్య ఉదయం 7 గంటలకు తెరుచుకున్న ఆలయ ప్రధాన తలుపులు

- *తొలి పూజలో పాల్గొన్న ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ సింగ్ ధామి*
- *ఉదయం నుంచే ఆలయానికి క్యూకట్టిన భక్తులు*



ఉత్తరాఖండ్‌లోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రాల్లో ఒకటైన కేదార్ నాథ్ ఆలయం శుక్రవారం ఉదయం తెరుచుకుంది. వేద పండితుల మంత్రోచ్చారణ మధ్య ఉదయం 7 గంటలకు ఆలయ ప్రధాన తలుపులను అధికారులు తెరిచారు. అనంతరం ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ సింగ్ ధామి కుటుంబంతో కలిసి తొలి పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేదారేశ్వరుడికి ముఖ్యమంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పరమేశ్వరుడి పవిత్ర ఆలయాలైన 12 జ్యోతిర్లింగాల్లో కేదార్‌నాథ్ ఆలయం ఒకటి. చార్‌ధామ్ యాత్రలో కేదార్ నాథ్ దేవాలయం సందర్శన భాగంగా ఉంటుంది. ప్రతి యేటా దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి లక్షలాది మంది భక్తులు పరమేశ్వరుడి దర్శనం కోసం కేదార్‌నాథ్‌కు వస్తుంటారు. కానీ, శీతాకాలం సందర్భంగా ఈ ఆలయాన్ని మూసివేస్తారు. దాదాపు ఆరు నెలల పాటు ఇలాగే ఆలయం మూసి ఉంచడం జరుగుతుంది.



## ఉత్తమ్, కోమటిరెడ్డి అనుకుంటే రేవంత్ రెడ్డి ప్రభుత్వం పడిపోతుంది: అర్వింద్

నిజామాబాద్, మే, 10: మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి అనుకుంటే రేవంత్ రెడ్డి ప్రభుత్వం పడిపోతుందని నిజామాబాద్ ఎంపీ, బీజేపీ అభ్యర్థి ధర్మపురి అర్వింద్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ప్రజలు గట్టిగా కోరుకుంటే ఈ ప్రభుత్వం పడిపోవడం ఖాయమన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా నిజామాబాద్ జిల్లాలోని వేల్పూరులో నిర్వహించిన రోడ్డు షోలో ఆయన మాట్లా డుతూ... లోక్ సభ ఎన్నికల్లో ప్రజలు మోదీకి ఓటు వేస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ పతనావస్థకు చేరుకుందన్నారు. దేశంలో ఉన్న రెండు రాష్ట్రాల్లోనూ ఆ ప్రభుత్వం పడిపోతుందన్నారు. కాంగ్రెస్ తప్పుడు హామీలతో ఆయా రాష్ట్రాలలో అధికారంలోకి వచ్చిందన్నారు. ప్రజలను మోసగించినందుకు బుద్ధి చెబుతారని పేర్కొన్నారు. అయిదేళ్లలో ఎంపీగా తనపై ఒక్క అవినీతి ఆరోపణ లేదన్నారు. కానీ తనకంటే ముందు ఎంపీగా ఉన్న కవిత మాత్రం మద్యం పాలసీ కేసులో జైలుకు వెళ్లారని పేర్కొన్నారు. అవినీతి చేసే రోజు వస్తే తాను రాజకీయాలను వదిలేస్తానని ప్రతిజ్ఞ చేశారు.



## తన మేనత్తని రేవంత్ రెడ్డి దూషిస్తుంటే ఎమ్మెల్యే నవ్వులు చిందించారు

### చిట్టెం పర్నికర్ రెడ్డిపై డీకే అరుణ ఆగ్రహం

గత ఎన్నికల్లో మేనత్త ఆశీస్సులు ఉన్నాయని
తన పేరుతో గ్రామగ్రామంలో చిట్టెం పర్నికర్ రెడ్డి తిరిగారన్న అరుణ

మహబూబ్‌నగర్, మే, 10: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మహబూబ్‌నగర్ కాంగ్రెస్ అభ్యర్థి వంశీచంద్ రెడ్డిలు కనీసం తాను మహిళను అని కూడా చూడకుండా ఇష్టం వచ్చినట్లు దూషించారని, వీరి మాటలను నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్నికర్ రెడ్డి ఖండించలేదని... పైగా నవ్వుతూ కనిపించారని బీజేపీ అభ్యర్థి డీకే అరుణ ఆగ్రహం వ్యక్తం చేశారు. పర్నికర్ రెడ్డి తీరు తనను ఆశ్చర్యానికి గురి చేసిందన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో తనకు మేనత్త ఆశీస్సులు ఉన్నాయని చెప్పుకొని గ్రామగ్రామానికి తిరిగారని, వెంట మేనమామను తీసుకెళ్లారన్నారు. కానీ ఇప్పుడు మాత్రం కించపరిచిన వారితో కలిసి ఊరేగుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తన తండ్రిని దివంగత జైపాల్ రెడ్డి అణగదొక్కారని... ఇప్పుడు ఆయన అల్లుడు రేవంత్ రెడ్డి తనను అణగదొక్కాలని చూస్తున్నారని విమర్శించారు.

## దేశాన్ని పరిరక్షించడమే
# ఇండియా కూటమి లక్ష్యం



మొదటి పేజీ తరువాయి

దేశపు రాజ్యాంగాన్ని మార్చాలనుకోకపోతే కాంగ్రెస్ పార్టీని ఈ ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. నల్గొండ జిల్లా నకిరేకల్‌లో శుక్రవారం మల్లికార్జున్ ఖర్గే ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జిల్లాలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలపై ఖర్గే తీవ్ర విమర్శలు గుప్పించారు. పదేళ్లలో దేశంలోని సంపదని, ప్రభుత్వ రంగ సంస్థలను మోదీ ఆత్మీయ మిత్రులకు ధారాదత్తం చేశారని మండిపడ్డారు. మోదీ తెలంగాణ కోసం ఏం చేశారో చూపించాలని ప్రశ్నించారు. జవహర్ లాల్ నెహ్రూ కాలంలో స్థాపించిన పెద్ద సంస్థలను మోదీ తీసేశారని విరుచుకుపడ్డారు. ఎలక్ట్రో బాండ్ పేరుతో చందాలు ఇచ్చిన వారికే మోదీ దందాలు ఇచ్చారని విమర్శించారు. తమకు అనుకూలంగా ఉండే వారిపై రూ.13వేల కోట్ల ట్యాక్స్ వేసి ఇబ్బంది పెట్టారని ధ్వజమెత్తారు. ఐటీఐఆర్, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ మోదీ హామీలు ఇచ్చి ఎందుకు అమలు చేయలేదని నిలదీశారు. ఐదు రోజుల్లోనే పసుపు బోర్డు వేస్తామని చెప్పిన మోదీ వాగ్దానం ఇంకా పెండింగ్‌లో ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ 100 రోజుల పాలనలో ఇచ్చిన ఆరు గ్యారెంటీ హామీలు నెర వేర్చిందని పేర్కొన్నారు. 2024 ఆగస్టు 15 నాటికి రైతుల రుణమాఫీ చేసి తీరుతామని స్పష్టం చేశారు. నిజాం చక్కెర ఫ్యాక్టరీ తెరిచి చూపిస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే పాంచ్ న్యాయ్, 25 గ్యారెంటీలను అమలు చేస్తామని మాటిచ్చారు. కులగణన,జనగణన చేసి అందరికీ న్యాయం చేస్తామని ఉద్ఘాటించారు. కుల గణన చేశాక ఇంట్లో ఓ మహిళకి రూ.లక్ష నగదు జమ చేస్తామని తెలిపారు. ఈ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ మూత పడటం ఖాయమని హెచ్చరించారు. బీజేపీకి అంతర్గతంగా బీఆర్ఎస్ పార్టీ మద్దతిస్తే ఆ పార్టీకి ఒక్క సీటూ రాదని చెప్పుకొచ్చారు.మోదీ అబద్దపు మాటలతో ప్రజలను రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారని దుయ్యబట్టారు. కాంగ్రెస్ పార్టీకి టెంపోలు, ఆటోల్లో డబ్బులు వస్తే మోదీ, అమిత్ షా ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ఆయనకు ధైర్యం ఉంటే అదానీ, అంబానీ మీద రైడ్స్ చేయించాలని సవాల్ విసిరారు. నల్లధనం తెస్తానన్న మోదీ ప్రజలకు ఇచ్చారా అని ప్రశ్నించారు. రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్నా మోడీ ఇచ్చారా అని నిలదీశారు. ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని చేశారా అని అడిగారు. మోదీ అబద్దాలు చెప్పే వారికి అబద్దాల నాయకుడుని విమర్శించారు. మోదీకి తెలంగాణలో ఒక్క సీటు వచ్చినా రాజ్యాంగం అభద్రతలో పడుతుందని హెచ్చరించారు. బీజేపీ మరోసారి అధికారంలోకి వస్తే పౌరుల ప్రాథమిక హక్కులు కోల్పోతారని అన్నారు. స్వాతంత్య్రం కోసం వారింట్లో ఎవరూ ప్రాణ త్యాగం చేయలేదని.. కాంగ్రెస్ పార్టీ నాయకుల త్యాగం చేశారని మల్లికార్జున్ ఖర్గే పేర్కొన్నారు.

# దేశం కోసం బీజేపీ గెలవాల్సిందే

**పౌరస్మృతి, 370 వ్యతిరేకులు ఎగిరిపోవాల్సిందే**
**పటిష్ట భారత్ నిర్మాణమే మా లక్ష్యం**
**గత పదేళ్లుగా అనేక రంగాల్లో విజయం సాధించాం**
**సనాతన సంస్కృతికి వారసత్వానికి భారత్ నిలయం**
**కాంగ్రెస్ హయాంలో బాంబుల మోతలు వినిపించేవి**
**వాటిని లేకుండా ప్రజలు స్వేచ్ఛగా తిరిగేలా చేసాం**
**కాంగ్రెస్‌కు ఫారిన్ లెన్స్‌తో చూడడడమే అలవాటు**
**తెలంగాణకు ఉజ్వల భవిష్యత్‌ను ఇస్తాం**
**ఎల్బీ స్టేడియంలో ఫినిషింగ్ టచ్ ఇచ్చిన ప్రధాని మోడీ**






మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్,మే10: నాలుగోవ విడత పార్లమెంట్ ఎన్నికల ప్రచారం తుది దశకు చేరుకుంది. ప్రధాని మోదీ తెలంగాణ ఎన్నికల ప్రచారం శుక్రవారం సాయంత్రం ముగిసింది. ఎల్బీ స్టేడియం సభలో పాల్గొన్న మోదీ.. పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి ఫినిషింగ్ టచ్ ఇచ్చారు. ఇప్పటి వరకు ఒక లెక్క.. ఇప్పుడొక లెక్క..అన్నట్లు ప్రధాని మోదీ ప్రసంగం అడుగడుగునా ఉద్రూతలు ఊగిస్తూ సాగింది. ప్రధాని విషయాన్ని స్పష్టంగా ప్రజలకు వివరిస్తుంటే, జనం నుంచి అంతే స్థాయిలో రియాక్షన్ రావడంతో, ఎల్బీ స్టేడియం మొత్తం మోదీ నినాదాలతో మార్మోగింది. తెలంగాణ పార్లమెంట్ ఎన్నికల్లో 10 నుంచి 12 సీట్లు గెలవాలన్నదే టార్గెట్‌గా కమలనాథులు వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నారు. అందుకే అగ్రనేతలు తెలంగాణపై స్పెషల్ ఫోకస్ పెట్టారు. ఈ నేపథ్యంలోనే హైదరాబాద్, మల్కాజిగిరి, చేవెళ్ల, సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాలను కలిపి ఎల్బీ స్టేడియంలో బీజేపీ నేతలు భారీ బహిరింగ సభ నిర్వహించారు. అయితే.. చివరి సభలో మోదీ, తీవ్రస్థాయిలో విపక్షాలపై విరుచుకుపడ్డారు. జూన్ 4 తర్వాత ఉమ్మడి పౌరస్మృతి వ్యతిరేకులు, ఆర్టికల్ 370 రద్దు వద్దన్న వ్యక్తులు పారిపోక తప్పదని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. దేశంలోని 140 కోట్ల మంది కాషాయ పార్టీని గెలిపించాలని సంకల్పం తీసుకున్నారన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా హైదరాబాద్ ఎల్బీస్టేడియంలో నిర్వహించిన బహిరంగసభలో ఆయన ప్రసంగించారు.

జూన్ 4 తర్వాత భారత విరోధులు పారిపోక తప్పదని హెచ్చరించారు. మధ్య తరగతి ప్రజల కలలను భారతీయ జనతా పార్టీ సర్కార్ నెరవేరుస్తోందన్నారు. గత పదేళ్లలో ఎన్నో సమస్యలకు ఎన్డీయే సర్కార్ పరిష్కారం చూపిందని మోదీ అన్నారు. డిజిటల్ రంగంలో, స్టార్టప్ సంస్థల్లో నేడు భారత్ సూపర్ పవర్ వంటి అనేక అంశాల్లో సాధించిన విజయాలే మోదీ ట్రాక్ రికార్డ్ అన్నారు. అయితే, దేశాన్ని లూటీ చేయడం, వారసత్వ రాజకీయాలు చేయడంలో దేశాన్ని విభజించి పాలించాలనేది కాంగ్రెస్ పార్టీ కుట్ర అని మోదీ విమర్శించారు. తెలంగాణకు ఉజ్వల భవిష్యత్ ఇచ్చేందుకు భాజపా కట్టుబడి ఉందని ప్రధాని నరేంద్ర మోదీ పునరుద్ఘాటించారు. కాంగ్రెస్, భారాస, ఎంఐఎం వద్దని తెలంగాణ ప్రజలు నిర్ణయించు కున్నారని, భాజపాను గెలిపించుకోవాలని కృత నిశ్చయంతో ఉన్నారని చెప్పారు. కాంగ్రెస్ పాలనలో నగరంలో ఎన్నోచోట్ల బాంబు పేలుళ్లు జరిగాయి. వారి పాలనలో ఎక్కడికెళ్లాలన్నా భయపడాల్సి వచ్చేది. భారతీయుల పట్ల కాంగ్రెస్ నేతలు జాతి వివక్ష వ్యాఖ్యలు చేస్తున్నారు. కాంగ్రెస్ రాకుమారుడి గురువు మనల్ని ఆఫ్రికన్లు అని మాట్లాడారు. దేశాన్ని విభజించి పాలించాలనేది ఆ పార్టీ కుట్ర. శ్రీరామనవమి జరుపుకోవడం కూడా తప్పే అన్నట్లు మాట్లాడుతున్నారు. శ్రీరాముడిని పూజించడం దేశ ద్రోహమా? 'అహింసో పరమోధర్మో అనేది ఇండియా సిద్ధాంతం. వసుధైక కుటుంబం, బుద్ధం శరణం గచ్ఛామి.. ప్రజాసేవే భగవాన్ సేవ. నరుడే..నారాయణుడు అన్నదే భారత్ సిద్ధాంతం. వేల సంవత్సరాల సంస్కృతి రక్షణ భారత్ అసలైన సిద్ధాంతం అన్నారు. గత ప్రభుత్వం హైదరాబాద్ ముక్తి దివస్‌ను నిర్వహించలేదు. భాజపా ప్రభుత్వం సెప్టెంబర్ 17ని అధికారికంగా నిర్వహించింది. మతపరమైన రిజర్వేషన్లు ఉండకూడద నేది భాజపా సిద్ధాంతం. తెలంగాణలో కాంగ్రెస్ సర్కారు వచ్చినప్పటి నుంచి ఆర్ఆర్ ట్యాక్స్ మొదలైంది. కేంద్రం ఇచ్చిన నిధులను ఏటీఎంగా మార్చుకున్నారు. తాజాగా ఇక్కడ ఆర్ఆర్ఆర్ ట్యాక్స్ కూడా మొదలైంది. మూడో ఆర్ అంటే.. రజాకార్ ట్యాక్స్. తెలంగాణకు ఏమీ ఇవ్వలేదని కాంగ్రెస్ అంటోంది. రాష్ట్రానికి 4వందేభారత్ రైళ్లు ఇచ్చిందెవరు? తొలి ఎయిమ్స్ ఇచ్చిందెవరు? ఫెర్టిలైజర్స్ పరిశ్రమ ఇచ్చిందెవరు? పసుపు బోర్డు ఇచ్చిందెవరు? గిరిజన విశ్వవిద్యాలయం ఇచ్చిందెవరు?' అని మోదీ ప్రశ్నించారు. ఎప్పుడూ ఫారిన్ లెన్స్‌తో భారతదేశాన్ని చూసే కాంగ్రెస్‌కు భారతదేశం అనే ఆలోచన లేదన్నారు. ఏది ఏమైనప్పటికీ?

భారతదేశం ఆలోచన ఏంటో ఒక్కటిగా వివరించారు ప్రధాని నరేంద్ర మోదీ. సత్యమేవ జయతే భారతదేశం ఆలోచన.. అహింస అత్యున్నత మతం. భారతదేశం ఆలోచన అంటే ఆచరః పర్మో ధర్మః. భారతదేశం ఆలోచనఅంటే? అహింసో పరమ ధర్మం:ఐడియా ఆఫ్ ఇండియా అంటే ఏకం సత్ విప్రా,బహుధా వదంతి ఐడియా ఆఫ్ ఇండియా అంటే వసుధైక కుటుంబం. భారతదేశం ఆలోచన అంటే సర్వ పంత్ సమానత్వం ఐడియా ఆఫ్ ఇండియా అంటే అప్ దీపో భవ ఐడియా ఆఫ్ ఇండియా అంటే బుద్ధం శరణం గచ్ఛామి భారతదేశ ఆలోచన అంటే సర్వే భద్రాణి పశ్యన్తు, మా కశ్చిద్ దుఃఖ్ భాగ్ భవేత్ భారతదేశం ఆలోచన? దాతృత్వ సాతాన్ విభూతే: భారతదేశం ఆలోచన: మానవ సేవయే.. మానవ సేవ భారతదేశం ఆలోచన అంటే ఈశ్వర్: సర్వభూతానన్ ఐడియా ఆఫ్ ఇండియా అంటే అన్ని వెలుగుల మధ్య సమానత్వం. భారతదేశం ఆలోచన? దేవుడు గొప్పవాడు భారతదేశం ఆలోచన.. మనిషిలో నారాయణుడు, జీవిలో శివుడు! భారతదేశం ఆలోచన ? దేవి సర్వభూతేషు మాత్రి లాంటి సంస్థ. ఐడియా ఆఫ్ ఇండియా?మా విద్విషవహై. ఐడియా ఆఫ్ ఇండియా? మిచ్చామి దుక్కడం. భారతదేశం ఆలోచన.. లక్ష్మణుడికి తన బంగారు లంకపై ఆసక్తి ఉండేది. తల్లి జన్మస్థలం, స్వర్గం, స్వర్గం, పేదరికం, జనని జన్మ భూమిచ్చా.. స్వర్గాధపి, ధరియసి, అందుకే ఈ భూమి..నాకు స్వర్గం కంటే ప్రియమైనది అంటూ రాముడు చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ..ప్రధాని మోదీ ఎమోషనల్ ప్రసంగం చేశారు. అంతేకాదు, ఇవి శ్రీరాముడి మాటలు మాత్రమే కాదు, ఈ రోజు భారతదేశం ఈ ఆలోచన కేవలం నమ్మకాలకే పరిమితం కాలేదు. ఈ భారతదేశపు ఆలోచనే నేటి భారతదేశానికి గుర్తింపు అని ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. ఈ భారతదేశం ఆలోచన నేడు భారతదేశం వాయిస్ అన్నారు. మరి అందుకే ఈరోజు ఐడియా ఆఫ్ ఇండియా అంటే అంతర్జాతీయ యోగా దినోత్సవం. భారతదేశం ఆలోచన అంటే ఒక భూమి, ఒక కుటుంబం, ఒక భవిష్యత్తు. భారతదేశం ఆలోచన అంటే ప్రపంచానికి ఒక సూర్యుడు ఒక భూమి ఒక గ్రిడ్ ఆలోచన, ఐడియా ఆఫ్ ఇండియా అంటే చంద్రునిపై శివశక్తి పాయింట్, ఐడియా ఆఫ్ ఇండియా మదర్ ఆఫ్ డెమోక్రసీ, భారతదేశం ఆలోచన అంటే.. అందరికీ న్యాయం, ఎవరికీ శాంతి భద్రతలు, భారతదేశం ఆలోచనకు వ్యతిరేకంగా మనకు ఈ ప్రేరణ లభించిన శ్రీరాముని ఆరాధనను వద్దంటుంది.

# మే 13న ఎన్నికలు...

**● హైదరాబాద్ నుంచి ఏపీకి పెరిగిన రష్ ● మరో రెండ్రోజుల్లో ఏపీలో సార్వత్రిక ఎన్నికలు**
**● సొంత ఊర్లకు పయనమైన వలసజీవులు ● హైదరాబాద్ నుంచి ఏపీకి బస్సులు, రైళ్లు**

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్, మే, 9 : ఈ నెల 13న ఏపీలో అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో, హైదరాబా ద్ నుంచి వలస జీవులు భారీ ఎత్తున సొంత రాష్ట్రం ఏపీకి తరలివస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ లోని స్వగ్రామాలకు, సొంత పట్టణాలకు తరలివస్తున్న వారితో హైదరాబాద్ నుంచి వస్తున్న బస్సులు క్రిక్కిరిసి ఉంటున్నాయి. హైదరాబాద్ లో లక్షల సంఖ్యలో ఏపీ ప్రజలు ఉన్నారు. వారందరూ ఏపీ లో ఓటు హక్కు కలిగి ఉండడంతో సొంత ఊరి బాటపడుతున్నారు. ఎన్నికలకు మరో రెండ్రో జుల సమయమే ఉండడంతో బస్సులు, రైళ్లలో, సొంత వాహనాల్లో హైదరాబాద్ నుంచి పయ నమవుతున్నారు. గత వారం రోజుల నుంచే బస్సులు, రైళ్లలో రిజర్వేషన్లు ఫుల్ అయ్యాయి. ఇదే అదనుగా తెలంగాణరాష్ట్ర ఆర్టీసీ2వేల స్పెషల్ బస్సులు ఏర్పాటు చేసింది. వీటిని ఎంజీబీఎస్, జూబ్లీ బస్ స్టేషన్, ఉప్పల్, ఎల్బీనగర్ నుంచి నడుపుతున్నారు.



# ఉమ్మడి పాలనకన్నా కేసీఆర్ ద్రోహమే ఎక్కువ

మొదటి పేజీ తరువాయి

రంగారెడ్డి,మే10 : తెలంగాణను ఉమ్మడి పాలకుల కంటే కేసీఆర్ ఎక్కువ ద్రోహం చేశారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రాజెక్టులు పూర్తి కాలేదు.. కెసిఆర్ పాలనలో కూడా పూర్తిగా నిర్లక్ష్యం చేశారని మండిపడ్డారు. 2009లో పాలమూరు బిడ్డలు కేసీఆర్ ను గెలిపిస్తే.. పార్లమెంటుకు పోయిండు..తెలంగాణ వచ్చినంక రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయిండు.. ఉమ్మడి పాలకులకంటే కేసీఆర్.. తెలంగాణ ప్రజలకు ఎక్కువ ద్రోహం చేసిందని విమర్శించారు. అందుకే బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో తెలంగాణ ప్రాజెక్టులు ఎక్కడివి అక్కడే పూర్తి కాకుండా ఉన్నాయన్నారు. పాలమూరు వలస బిడ్డల బతుకు ల్లో ఏమాత్రం మార్పు రాలేదన్నారు. వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చిన నేను ప్రజల ఆశీర్వాదంతోటి ముఖ్యమంత్రిని అయ్యా..తెలం గాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే బాధ్యతను మీబిడ్డగా తీసుకున్నా అని ప్రజలనుద్దేశించి రేవంత్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా బీజేపీ నేత డీ కే అరుణపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. డీకే అరుణను జెడ్పీటీసీ నుంచి మంత్రి స్థాయికి ఎదిగేలా చేసిందే కాంగ్రెస్ పార్టీ అని అన్నారు.

ఇయ్యాల డీకే అరుణను ప్రజలు గుర్తు పడుతున్నారంటే అది కాంగ్రెస్



కార్యకర్తల శ్రమ అన్నారు. నమ్మిన పార్టీని, మోసిన కార్యకర్తలకు అన్యాయం చేసి డీకే అరుణ శత్రువు పక్కన చేరిందన్నారు. కాంగ్రెస్‌ను ఓడిస్తా. రేవంత్ రెడ్డిని పడగొడ్తానని సవాల్ చేస్తుందన్నారు. 70యేళ్ల తర్వాత పాలమూరు బిడ్డ ముఖ్యమంత్రి అయితే.. డీకే అరుణ బొడ్డు కత్తి పెట్టుకొని కాంగ్రెస్ పార్టీని ఓడిస్తా అంటే కార్యకర్తలు చూస్తూ ఊరుకోరని అన్నారు. నేడు పాలమూరు జిల్లాలో పర్యటించిన మోదీ పాలమూరు–రంగారెడ్డికి జాతీయ హోదా గురించి మాట్లాడకపోవడం బాధాకరమని చెప్పారు.

# మరి కొన్ని జిల్లాల పేరు మార్చనున్న యూపీ సీఎం..!



మొదటి పేజీ తరువాయి

అలీగఢ్, మే, 9 : యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ మరోసారి జిల్లాల పేర్లు మార్చనున్నారా? అంటే అవుననే అంటోంది స్థానిక మీడియా. ఇటీవలి ప్రభుత్వ ప్రకటనే ఇందుకు నిదర్శనంగా చెబుతోంది. "అక్బర్‌పూర్ పేరు ఇబ్బందిగా మారుతోంది. కానీ ఈ పరిస్థితిలో మార్పు వస్తుంది. వలస పాలన తాలుకు గుర్తులన్నీ తొలగించాలి. మన వారస త్వాన్ని, సంస్కృతులను గౌరవించాలి" అని సీఎం ఓ ప్రకటనలో వ్యాఖ్యానించారు. అక్బర్‌పూర్ నగరంతో పాటు అలీగఢ్, ఆజమ్‌గఢ్, షాజ హాన్‌పూర్, ఘజియాబాద్, ఫిరోజాబాద్, ఫరూఖాబాద్, మొరాదాబాద్ జిల్లాల పేర్లు మార్చే అవకాశం ఉన్నట్టు మీడియాలో కథనాలు వెలువడు తున్నాయి.

2017లో సీఎం బాధ్యతలు చేపట్టాక యోగి ఆదిత్యనాథ్ అనేక ప్రాంతాలు, నిర్మాణాల పేర్ల మార్పునకు శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. రాష్ట్రంలోని అనేక కట్టడాలు, వీధులు, పార్కులకు పాత పేర్ల స్థానంలో మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయి పేరిట నామకరణం చేశారు. దేశంలోనే నాలుగో అతిపెద్దదైన ముఘల్‌సరాయ్ రైల్వే స్టేషన్‌కు దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ జంక్షన్ గా నామకరణం చేశారు. 2019లో అలహాబాద్ పేరును ప్రయాగ్‌రాజ్‌గా మార్చారు.

# నీ ప్రభుత్వాన్ని గద్దె దించింది నేనే..!

హైదరాబాద్, మే, 10 :

'నీ గడీలుబద్దలు కొట్టింది బండి సంజయే... నీమెడలు వంచింది బండి సంజయే...నిన్ను ఫామ్ హౌస్ నుంచి గుంజుకొచ్చి ధర్నా చౌక్ వద్ద నిలబెట్టింది బండి సంజయే... నీ ప్రభుత్వాన్ని గద్దె దించింది బండి సంజయే... ఈరోజు తెలంగాణ రాష్ట్ర ప్రజల్ని కాపాడింది బండి సంజయ్... బీజేపీ కార్యకర్తలే. అందుకే నా మీద (కేసీఆర్) కసితో ఉన్నావ్. హిందూ ధర్మం మీద కసితో ఉన్నావ్. హిందువులు అంటే కోపంతో ఉన్నావ్. హిందూ దేవుళ్లంటే భయంతో ఉన్నావ్' అని కరీంనగర్ ఎంపీ, బీజేపీ అభ్యర్థి బండి సంజయ్ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై తీవ్రంగా మండిపడ్డారు. నిన్న కరీంనగర్‌లో కేసీఆర్ చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో బండి సంజయ్ శుక్రవారం మీడియా సమావేశం నిర్వహించారు. నిన్న కరీంనగర్‌లో కేసీఆర్ చేసిన వ్యాఖ్యలకు గాను తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

కేసీఆర్ మతం గురించి మాట్లాడితే సెక్యులర్... మేం మాట్లాడితే మతతత్వమా? అని ప్రశ్నించారు. కేసీఆర్ నిన్న కరీంనగర్‌కు వచ్చి 80 శాతం ఉన్న హిందువుల గురించి మాట్లాడకుండా... 20 శాతం ఉన్న ముస్లింలను ఒక్కటి కావాలని పిలుపునిచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హిందుగాళ్లు... బొందుగాళ్లు అన్న కేసీఆర్‌కు కరీంనగర్ ప్రజలు బుద్ధి చెప్పారని... ఇప్పుడు మరోసారి బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. కేసీఆర్ అధికారంలో ఉన్నప్పుడు ఆయన పెట్టిన పోలీస్ వలయాన్ని ఛేదించుకుని హైదరాబాద్ భాగ్యలక్ష్మి ఆలయం వద్దకు వెళ్లి జైశ్రీరామ్ అని గర్జించిన వ్యక్తిని తానే నన్నారు. హిందువుల కోసం... కరీంనగర్ అభివృద్ధి కోసం పని చేస్తా

తాను సూటిగా చెబుతున్నానని... తాను హిందువుల కోసం పని చేస్తానని, కరీంనగర్ అభివృద్ధి కోసం పని చేస్తానని, మోదీ బాటలో పయనిస్తానని చెప్పారు. కరీంనగర్‌కు వచ్చిన కేసీఆర్ ఓ వర్గం ఓట్లను ఏకం కావాలని చెబుతున్నారని... ఇక్కడ బీఆర్ఎస్ అభ్యర్థి ఓడిపోతే ఆ మతం పుచ్చుకుని రాజకీయాల నుంచి తప్పుకుంటావా? అని సవాల్ చేశారు. హిందూ ధర్మాన్ని హేళన చేసేలా కేసీఆర్ మాట్లాడుతున్నారని... దీనిని అందరూ గుర్తించాలన్నారు. తాను మతం గురించి ఎప్పుడూ మొదట మాట్లాడలేదని... ఇప్పుడు కూడా కేసీఆర్ వచ్చి ఓ వర్గానికి అనుకూలంగా మాట్లాడితే తాను మీడియా ముందుకు వచ్చానన్నారు. హిందువులంతా ఒక్కటైతే ఎలాంటి గుణపాఠం ఉంటుందో నిరూపించుదామన్నారు.

బీఆర్ఎస్ కార్యకర్తలారా... బండి సంజయ్ హిందువుల గురించి, హిందూ సమాజం గురించి మాట్లాడుతున్నారని, మీ కోసం కొట్లాడే వ్యక్తిని తాను మాత్రమే అన్నారు. వారు మతం గురించి మాట్లాడితే సెక్యులర్, నేను మాట్లాడితే మతతత్వమా? అని నిలదీశారు. కేసీఆర్ కరీంనగర్‌కు వచ్చి తమాషాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిన్న కేటీఆర్ భైంసాకు వెళితే హనుమాన్ భక్తులు నిలదీశారని గుర్తు చేశారు. అసలు ముస్లింలు కూడా బీఆర్ఎస్ పార్టీకి వ్యతిరేకంగా ఉన్నారన్నారు. మేం ధర్మం కోసం, అభివృద్ధి కోసం రాజకీయం చేస్తామన్నారు.

అప్పుడు కేటీఆరే అధికారం చెలాయించారు


బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై బండి సంజయ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కేసీఆర్ కంటే ఎక్కువగా కేటీఆరే అధికారం చలాయించారని విమర్శించారు. తండ్రి కంటే కేటీఆరే ఎక్కువగా దాదాగిరి, గూండాగిరి చేశారన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... సిరిసిల్లలోని సమస్యలను మాత్రం పరిష్కరించలేదని విమర్శించారు.

# మేడిగడ్డ దెబ్బతినడానికి కారణమెవరో చెప్పండి
# తెలంగాణను వివరాలు కోరిన ఉత్తరాఖండ్

మొదటి పేజీ తరువాయి

మేడిగడ్డ బ్యారేజీ వైఫల్యానికి కారణం ఎవరో వివరాలు కావాలని ఉత్తరాఖండ్ ప్రభుత్వం లేఖ రాసింది. తెలంగాణలోని ఈ ప్రాజెక్టు వైఫల్యానికి బాధ్యులు నిర్మాణ సంస్థ ఎల్ అండ్ టీనా?

లేక కాళేశ్వరం ప్రాజెక్టు ఇంజినీర్లా? తెలంగాణ నీటి పారుదల శాఖ నిర్ధారించాల్సిన పరిస్థితి వచ్చింది. ఇందుకు కారణం ఉత్తరాఖండ్‌లో ఎల్ అండ్ టీ ఓ టెండర్‌ను దాఖలు చేసింది. తాము పని చేసిన ప్రాజెక్టుల్లో ఎక్కడా వైఫల్యం చెందలేదని ఎల్ అండ్ టీ పేర్కొంది. అందులో మేడిగడ్డను కూడా ప్రస్తావించింది.



# సంపాదకీయం

శనివారం, మే 11, 2024

## మళ్లీ ఈసీ క్రియాశీలకం ఎప్పుడు

దేశంలో సార్వత్రిక ఎన్నికల కోలాహలం జోరుగా సాగుతోంది. ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంలో క్రమం తప్పకుండా ఎన్నికలు నిర్వహించడమనేది కత్తి మీద సాములాంటిదే. ఈ ఏడున్నర దశాబ్దాల కాలంలో కేంద్ర ఎన్నికల సంఘం పనితీరును పరిశీలిస్తే అందులో ఎన్నో మెరుపులు, కొన్ని నిరుత్సాహం కలిగించే నిర్ణయాలూ ఉన్నాయి. ఒకప్పుడు కేంద్ర ఎన్నికల సంఘం భారత ప్రభుత్వంలో భాగమని చాలామంది అపోహపడేవారు. అందుకు తగ్గట్లుగానే ఎన్నికల సంఘం అధికారులు సైతం కేంద్రం మనసెరిగి ప్రవర్తించేవారు. కానీ, 1990 డిసెంబరు 12న ఆ పరిస్థితి మారిపోయింది. కారణం– ఆరోజు టి.ఎన్.శేషన్ భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ)గా బాధ్యతలు చేపట్టడమే! వచ్చీ రాగానే, భారత రాజ్యాంగం ఎన్నికల సంఘాన్ని ఒక స్వతంత్ర సంస్థగా పేర్కొన్న విషయాన్ని ఆయన దేశం ముందు పెట్టారు. అంతేకాదు.. అందుకు తగినట్లుగా ఎన్నికల సంఘం పనిచేసేలా క్రియాశీలంగా పనిచేశారు 1996 డిసెంబరు 11న తన పదవీకాలం ముగిసే దాకా శేషన్ మన రాజ్యాంగానికి, ఎన్నికల సంఘానికి ఉన్న సత్తా ఏమిటో దేశానికి చూపించారు. అప్పటి నుంచే దేశంలో ఎన్నికల సంఘం అనేది ఒక వ్యవస్థ ఒకటి ఉన్నదనే నమ్మకాన్ని దేశ ప్రజలకు కలిగింది. కానీ, నేటి సార్వత్రిక ఎన్నికల్లో నాయకుల వీరంగాలు, వాటిపై ఎన్నికల సంఘం చూసీచూడనట్లు పోవటాన్ని చూస్తుంటే.. ఎన్నికల సంఘం అసలు పనిచేస్తోందా అనే అనుమానాలూ వస్తున్నాయి. పార్లమెంటరీ విధానంలో ఎన్నికలు విడదీయలేని ముఖ్యమైన అంతర్భాగం. రాజకీయాలకు నిజమైన అధికారం ఇచ్చేది ఎన్నికలు మాత్రమే. అయితే ఆ ఎన్నికలు రాజ్యాంగబద్ధంగా, ప్రజాస్వామిక స్ఫూర్తితో జరిగినప్పుడే ప్రజాస్వామ్యం మనుగడలో నిలవగలుగుతుంది. అలా జరగనప్పుడు ఆ ప్రజాస్వామ్యం నిజంగా ప్రమాదంలో పడినట్టే. మన దేశంలో తొలి రెండు దశాబ్దాల్లో జరిగిన ఎన్నికల్లో అవకతవకలు దాదాపుగా లేవు. ఎన్నికలు ఎంతో స్వేచ్ఛగా జరిగిన ఎన్నికలమది. కాలం గడుస్తున్న కొద్దీ విలువల్లో క్షీణత మొదలైంది. దీంతోపాటే అవినీతి పెరిగిపోయింది. అప్పట్లో ప్రజాపోరాటాల ద్వారా నాయకులు చట్టసభల్లో ప్రవేశించేవారు. కాలక్రమంలో నేతలు నేరుగా పార్టీ కార్యాలయాల్లోంచి ప్రత్యక్షమవుతున్నారు. అప్పట్లో ముక్కుసూటిగా, నిజాయితీగా, నిస్వార్థంగా, ప్రజాసేవే ధ్యేయంగా నాయకులకు పార్టీలకతీతంగా జనం ఓట్లేసేవారు. నేడు అలాంటి వారి గురించిన చర్చ అనేదే ప్రస్తావనకు రావటం లేదు. చట్టసభలకు ఎన్నికైన ఎన్నికైన ప్రజాప్రతినిధుల్లో దాదాపు 30 శాతం మందిపై తీవ్రమైన నేరారోపణలు ఉన్నట్లు ఏడీఆర్ అనే సంస్థ విడుదల చేసిన నివేదికలు చెబుతున్నాయి. మరి ఇన్నిరకాల అవలక్షణాల నుంచి మన ఎన్నికల సంఘాన్ని పనిచేయకుండా చేస్తున్న శక్తులేమిటనే చర్చ నేడు జరుగుతోంది. మార్చిలో ఎన్నికల కమిషన్ అధికారి అరుణ్ గోయల్ హఠాత్తుగా వ్యక్తిగత కారణాలతో రాజీనామా చేయడం అందర్నీ ఆశ్చర్యానికి గురిచేసింది. రేపో మాపో ఎన్నికల నోటిఫికేషన్ వస్తుందనగా సంభవించిన పరిణామం కావటంతో దేశవ్యాప్తంగా ఈ వార్తకు ప్రాధాన్యం లభించింది. దీనికి తోడు అంతకు మునుపే ఒక కమిషనర్ పదవీకాలం పూర్తి అయినందున పోస్ట్ ఖాళీగా ఉంది. దీంతో ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ మాత్రమే పదవిలో మిగిలారు. ఆ వెంటనే కేంద్ర మరో ఇద్దరు కమిషనర్లను నియమించింది. గతంలో ఎన్నికల కమిషనర్‌ను నియమించే కమిటీలో ప్రధాని, లోక్‌సభ విపక్ష నేత, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సభ్యులుగా ఉండేవారు. కానీ, మోదీ ప్రభుత్వం ఈ కమిటీలో నుంచి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిని తప్పించి, ఆ స్థానంలో కేబినెట్ మంత్రిని నియమించేలా కొత్త చట్టాన్ని తీసుకొచ్చింది. అయితే, ఈ చట్టాన్ని సవాలు చేసేందుకు ప్రజాస్వామ్య సంస్కరణ సంఘం (ఏడీఆర్), కాంగ్రెస్ నాయకురాలు జయ ఠాగూర్ సుప్రీంకోర్టులో గతంలో దాఖలు చేసిన పిటిషన్ విచారణకు రాబోయే ఒక్కరోజు ముందు మోదీ ప్రభుత్వం ఇద్దరు ఎన్నికల కమిషనర్లను నియమించింది. ఎన్నికల సంఘాన్ని తన చెప్పుచేతల్లో పెట్టుకునేందుకు చేసిన ప్రయత్నంగా దీనిని విపక్షాలతో బాటు పలువురు సామాజిక వేత్తలు విమర్శించారు. ఇక ప్రస్తుత లోక్‌సభ ఎన్నిక ప్రచారంలో ప్రధాని మోదీ రాజస్థాన్ ఎన్నికల ప్రచారంలో ముస్లింలకు వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేశారు. వెంటనే ఆయన మీద ఎన్నికల సంఘం వేటు వేయటం ఖాయమని పలువురు భావించారు. ఎన్నికల సంఘం తనను ఏమీ చేయలేదనుకున్నారేమో గానీ, ప్రధాని మర్నాడు ఉత్తర ప్రదేశ్‌లో అంతకంటే ఎక్కువ ఘాటైన వ్యాఖ్యలు చేశారు. 'ఇదేంటి' అంటూ దేశవ్యాప్తంగా దీనిపై గగ్గోలు పెట్టాకగానీ, ఎన్నికల సంఘం స్పందించలేదు. అసత్యాలను ప్రచారం చేసే వారిని సహించేదే లేదని, అలాంటి వ్యాఖ్యలను చూస్తూ ఊరుకోబోమనే మాటకే ఎన్నికల కమిషన్ ప్రధానాధానాధికారి రాజీవ్ కుమార్ పరిమితమయ్యారు. మనదేశంలో ఎవరు ఏ ఆహారం తినాలనేది ప్రజల వ్యక్తిగత నిర్ణయం. కానీ, ప్రధాని మోదీ 'చైత్ర నవరాత్రుల్లో మాంసం, చేపలు తింటున్నారు' అని ఎన్నికల ప్రచారం సందర్భంగా కొన్ని వర్గాల వారిని ఆక్షేపించారు.

## శాంతియుత ఎన్నికల నిర్వహణకు ప్రతి ఒక్కరు సహకరించాలి: జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్



నేరాల నియంత్రణలో ప్రజలు భాగస్వామ్యం కావాలని ఎన్నికల సమయంలో రెచ్చగొట్టే మాటాలతో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ అన్నారు. గురువారం చందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆశిరెడ్డిపల్లె గ్రామంలో నిర్వహించిన కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ పాల్గొని ఈ సందర్భంగా అయిన మాట్లాడుతూ : సరైన పత్రాలు లేనటువంటి 20 ద్విచక్ర వాహనాలు,సీజ్ చేయడం జరిగిందని . సబంధించిన వాహన దారులకు సరైన పాత్రలు చూపించి వాహనాలు తీసుకవేళ్ళవచ్చని అన్నారు. పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా , ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజలు తమయెక్క ఓటు ప్రశాంత వాతవరంలో వినియెగించుకోవాలని,ఎన్నికల సందర్భంగా ప్రజలు యువకుల రెచ్చగొట్టే మాటలతో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేయడం జరుగుతుందని తద్వారా భవిష్యత్తులో పోలీస్ వేరిఫికేషన్ సమయంలో ఇబ్బందులు తలెత్తుతాయని అన్నారు.పోలింగ్ కేంద్రాల వద్ద సమస్యలు తలెత్తకుండా నిర్ణిత సమయం కన్నా ముందే పోలింగ్ కేంద్రాలు చేరుకొని ఓటు వినియెగించుకొని సహకరించాలని సూచించారు. నేరాల నిర్మూలన కోసమే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజల రక్షణ, భద్రత పోలీస్ బాధ్యత అని , గ్రామాల్లో కొత్త వ్యక్తులు, నేరస్తులు, షెల్టర్ తీసుకుని ఉంటే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ కూడదని, యువత చెడు అలవాట్లకు బానిసగా మారి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. గంజాయి, జూదం లాంటి చెడు లాంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, గ్రామాల్లో గంజాయి తాగిన, విక్రయించిన నేరం అని గంజాయి కి సంబంధించిన సమాచారం ఉంటే పోలీస్ వారికి సమాచారం అందించాలన్నారు. గ్రామాలలో మరింత స్వీయ రక్షణ కొరకు సీసీ. కెమెరాలను అమర్చుకోవాలని ఈ విషయంలో పోలీసుల సహకారం ఉంటుందని, భద్రతా పరమైన అంశాల లో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు డీఎస్పీ నాగేంద్రచారి,సి.ఐ లు వెంకటేశ్వర్లు, వెంకటేష్ , ఎస్.ఐ లు పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## ఉపాధి హామీ కూలీలుగా మారినా వెలిచాల కుమార్తెలు...

### - తండ్రి గెలుపుకోసం కృషి చేస్తున్న కుమార్తెలు..

### - ఎండలో కూలీలతో కలిసి తట్ట పని



తెలంగాణ క్యాపిటల్ న్యూస్ మానకొండూర్ నియోజికవర్గ ప్రతినిధి: తండ్రి గెలుపు కోసం కూతుళ్లు ఉపాధి హామీ పార పట్టి మట్టి కుప్పల తట్ట మోసారు కరీంనగర్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావ్ కుమార్తెలు మానకొండూర్ నియోజికవర్గం తిమ్మాపూర్ మండలం పోచంపల్లి గ్రామంలో శుక్రవారం ఉపాధి హామీ కులాల వద్దకి వెళ్లి కూలీలతో ముచ్చటించారు. అనంతరం వారితో కలిసి పార పట్టి, మట్టి పోసిన తట్టలను ఎత్తి పోశారు. ఉపాధి హామీ పని పథకం కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన పథకం అని కాంగ్రెస్ పేదల ప్రభుత్వం అని మా తండ్రి కరీంనగర్ ఎంపీ అభ్యర్థిగా కాంగ్రేస్ నుండి పోటీలో ఉన్నారని ఓటు వేసి గెలిపించాలని కోరారు. సిపిఐ, కాంగ్రెస్ పార్టీల నేతలతో ఉపాధి హామీ కూలీల వద్ద ప్రచారాన్ని నిర్వహించారు . ఈ కార్యక్రమంలో తుమ్మనపల్లి శ్రీనివాసరావు , బోయిని తిరుపతి, ఎస్ఎల్ గౌడ్, బండారు రమేష్, గుంటి మల్లేశం, ఆశిక్ పాషా , కనకం అనిల్, కొమురయ్య, మోహన్, నాని తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు 15 నాటికి రైతులకు రెండు లక్షల రుణ మాఫీ

### - కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించండి - ఎమ్మెల్యే కవ్వంపెల్లి సత్యనారాయణ

తెలంగాణ క్యాపిటల్ న్యూస్, (మానకొండూర్ నియోజికవర్గం) గన్నేరువరం: ఆగస్టు పదిహేను కళ్ల రైతులకు రెండు లక్షల రుణమాపి చేస్తామని బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలతో అభివృద్ధి శూన్యం అని మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపెల్లి సత్యనారాయణ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని గుండ్లపల్లి నుండి గన్నేరువరం వరకు కాంగ్రెస్ శ్రేణులు భారీ బైక్ ర్యాలీ, రోడ్డు షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరూ అభివృద్ధి లో నిర్లక్ష్యానికి , నయవంచనకు కారకులైన బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు ఈ పార్లమెంటు ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని ఆయన కోరారు.ప్రజల విశ్వాసాల పేరు మీద పబ్బం గడపుకునే బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు ప్రజాభివృద్ధి పట్టదని, వారికి కేవలం అరాచకం, అవినీతి అక్రమాలే అడ్రస్ లుగా మిగిలిపోతాయని, ఆయన ఆరోపించారు. బిజేపి మరోసారి అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని రద్దు చేస్తుందన్నారు. అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు గెలుపు ఎంతో అవసరమని ప్రతి ఒక్కరూ గుర్తించాలని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో హామీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను వంద శాతం అమలు చేస్తామని చెప్పారు. ఇప్పటికే మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సుప్రయాణం, ఉచిత కరెంట్ ,10 లక్షల ఆరోగ్యశ్రీ అమలు చేశామన్నారు.ప్రతి రైతుకు రైతు బందు వేయడం జరిగిందని గుర్తు చేశారు. పంద్రాగస్టు నాటికి రైతులకు రెండు లక్షల రుణ మాఫీ కూడా వంద శాతం అమలు చేసి తీరుతామని తెలిపారు. అర్హులందరికీ త్వరలో కొత్త రేషన్ కార్డులు ఇస్తామని అన్నారు. ఎంపీగా బండి సంజయ్ గన్నేరువరం మండలానికి చేసిందేమీ లేదన్నారు. ఎంపీపీ లింగాల మల్లారెడ్డి, నాయకులు జువ్వాడి మన్మోహన్ రావు, కొమ్మెర ముస్కు ఉపేందర్ రెడ్డి, కొమ్మెర రవీందర్ రెడ్డి, అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, చింతల శ్రీధర్ రెడ్డి, విజేందర్, అనంత రెడ్డి, న్యత జీవన్ తదితరులు పాల్గొన్నారు.



## దేశం సుస్థిరంగా ఉండాలంటే బీజేపీతోనే సాధ్యం

### - మల్కాజిగిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్

**సికింద్రాబాద్ మే :** దేశంలో మరోసారి నరేంద్రమోదీయే ప్రధాని అవుతారని మల్కాజిగిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ అన్నారు. గురువారం నేరేడ్‌మెట్ డివిజన్ పరిధిలోని జేజేనగర్‌లోని మహాభోది ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన తమిళుల ఆత్మీయ సమావేశంలో అయన మాట్లాడారు. మోదీ హయాంలో దేశంలో మోడరన్ రైల్వే స్టేషన్లు నిర్మాణం, రైల్వే స్టేషన్లు విమానాశ్రయాల మాదిరిగా అభివృద్ధి చెందుతున్నాయన్నారు. దేశంలో పేదల కోసం 12 కోట్ల టాయిలెట్లు కట్టించారన్నారు. జీఎస్టీని అమలు చేసిన గొప్ప నాయకుడు మోదీ అని ఆయన కొనియాడారు. దేశంలో టెర్రరిజంను అణచివేసి శాంతి నెలకొల్పిన ఘనత బీజేపీ(ఃఏఖ) ప్రభుత్వానిదేనన్నారు. ప్రభుత్వం అంటే అభివృద్ధే కాదని, ప్రజల విశ్వాసాలను కాపాడాల్సిన బాధ్యత ఉందన్నారు. దాదాపు ఐదు వందల ఏళ్ల నుంచి ఎదురుచూస్తున్న రామ మందిరాన్ని నిర్మించారని, ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో 11వ స్థానంలో ఉన్న భారతదేశాన్ని 5వ స్థానంలోకి తెచ్చిన ఘనత మోదీకి చెందుతుందని ఈటల చెప్పారు.దేశం సుస్థిరంగా ఉండాలన్నా, మన సంస్కృతి, సాంప్రదాయాలు కాపాడాలన్నా దేశంలో బీజేపీతోనే సాధ్యమన్నారు. అల్వాల్ ప్రాంతంలో ఫ్లై ఓవర్లు నిర్మాణం, పేదల ఇళ్ల నిర్మాణం కోసం కృషి చేస్తానన్నారు.

## ప్రధాని మోడీనీ కలిసిన బీజేపీ మండలాధ్యక్షుడు కొత్త శ్రీనివాస్ రెడ్డి

తెలంగాణ క్యాపిటల్ న్యూస్ ఇల్లంతకుంట: పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా వేములవాడకు విచ్చేసిన. భారత ప్రధానమంత్రి మోడీని బీజేపీ ఇల్లంతకుంట మండల శాఖ అధ్యక్షుడు కలిశారు .మోడీని కలవడం చాలా అదృష్టం అని మోడీని కలుస్తానని కలలో కూడా ఊహించలేదని ఇలాంటి అదృష్టం లభించడం పూర్వజన్మ సుకృతం గా భావిస్తున్నానని శ్రీనివాస్ రెడ్డి అన్నారు.గత 15 ఏళ్లుగా బీజేపీ పార్టీలో పని చేస్తున్నానని ఇటీవలే మూడు నెలల క్రితం మండలాధ్యక్షుడు గా పనిచేసే అవకాశం లభించిందని ఇలా మోడీ నీ కలిసే అవకాశం దక్కిందని,రాజన్న సిరిసిల్ల జిల్లాలోని 15 మంది పార్టీ మండలాధ్యక్షులకు మోడీని కలిసే అవకాశం లభించిందని పేర్కొన్నారు,పార్టీలో కష్టపడి పనిచేసే వారికి గుర్తింపు ఉంటాదనడానికి ఇది నిదర్శనం గా భావిస్తున్నానని అన్నారు.

## రహీంఖాన్ పెట్ లో వాలిబాల్ క్యాంప్ ప్రారంభం - క్యాంప్ ప్రారంభించిన దుప్పటి రవికుమార్



తెలంగాణ క్యాపిటల్ న్యూస్ ఇల్లంతకుంట: వేసవి సెలవుల్లో భాగంగా రహీంఖాన్ పేట గ్రామంలో గడ్డమీది శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్థానిక పాఠశాలలో వాలీబాల్ క్యాంపు ని ఏర్పాటు చేయండం జరిగింది. వాలీబాల్ క్యాంప్ ని రాజన్న సిరిసిల్ల జిల్లా మాజీ SGF సెక్రెటరీ మరియు తెలంగాణ వ్యాయామ ఉపాధ్యాయుల సంఘ జిల్లా అధ్యక్షుడు దుప్పటి రవికుమార్ శుక్రవారం సాయంత్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రముఖులు మాట్లాడుతూ గ్రామంలో ఉన్న క్రీడాకారులు పాల్గొని ఈ క్యాంపును సద్వినియోగం చేసుకోగలరని జిల్లాస్థాయి రాష్ట్రస్థాయిలో పాల్గొనే విధంగా తయారు కాగలరని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ క్రీడాకారులు పరశురాం, శ్రీనివాస్, స్వామీ, వీరేశం వెంకటేశం, నరేష్, TTU జిల్లా ప్రధాకార్యదర్శి తడుకల సురేష్, గొర్రె లక్ష్మణ్, కోచ్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ కమిషనరేట్ వ్యాప్తంగా 144 సెక్షన్ అమలు - కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఐపీఎస్

తెలంగాణ క్యాపిటల్ న్యూస్, కరీంనగర్: తెలంగాణ రాష్ట్రంలో లోకసభ ఎన్నికలు మే 13వ తేదీ సోమవారం నాడు జరగనున్న నేపథ్యంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ఎన్నికల ప్రక్రియకు విఘాతం కలగకుండా, సజావుగా సాగేలా తీసుకునేటువంటి ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా కరీంనగర్ కమిషనరేట్ వ్యాప్తంగా 144 సెక్షన్ ఆఫ్ సి.ఆర్.పి.సి. అమలు చేస్తున్నట్లు కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతి ఐపీఎస్ శుక్రవారం నాడు ఉత్తర్వులు జారీచేశారు. ఈ ఉత్తర్వులు తేదీ 11-05-2024, శనివారం రోజు సాయంత్రం 06 గంటల నుండి తేది 13-05-2024 సోమవారంనాడు పోలింగ్ ముగిసేవరకు, ఒకవేళ రీపోల్ జరిగితే అవికూడా ముగిసేవరకు అమలులో ఉంటాయని తెలిపారు. ఈ ఉత్తర్వుల ప్రకారం ఐదుగురికి మించి గుమికూడరాదని తెలిపారు. ఏదైనా చట్టపరిధిలోని కారణంచేత సమావేశ పడవలసిన అవసరం ఏర్పడితే సంబంధిత అధికారి ముందస్తు అనుమతి తప్పనిసరి అని, ఉల్లంఘించిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

## రెండు లక్షల ఎల్‌వోసి మంజూరు చేసిన ఎమ్మెల్యే




ఎల్ వో సి అందజేస్తున్న ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ

తెలంగాణ క్యాపిటల్ న్యూస్ ఇల్లంతకుంట: మండలంలోని వెల్జిపూర్ గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు గొల్ల కోమటి బాలయ్య వెన్ను నొప్పితో నిమ్స్ ఆస్పత్రిలో చేరగా వైద్య ఖర్చుల నిమిత్తం మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ 2 లక్షల రూపాయల ఎల్ వో సి మంజూరు కాగా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అందజేశారు,ఈ సందర్భంగా నాయకులు, బాలయ్య కుటుంబ సభ్యులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ వెంకటరమణా రెడ్డి, మాజీ ఎంపీపీ ఐలయ్య, వెల్జిపూర్ మాజీ సర్పంచ్ గుండ వెంకటేశం, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కంకణాల రాంప్రసాద్ రెడ్డి, న్యాత అశోక్, బొజ్జ శ్రీనివాస్, రంగు రజిని పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ఎజెండా

## - కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రాజేందర్ రావు



**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, గన్నేరువరం:** ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన ఎజెండా అని, రాజ్యాంగాన్ని రూపుమాపి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసేందుకు ప్రయత్నిస్తున్న బిజెపిని బండకేసి కొట్టాల్సిన సమయం ఆసన్నమైందని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు పిలుపునిచ్చారు. అల్లునూర్ చౌరస్తాలో శుక్రవారం రాత్రి మానకొండూరు శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన కార్నర్ మీటింగ్ లో రాజేందర్ రావు ప్రసంగించారు. చదువు, జ్ఞానం, విజ్ఞానం లేని బండి సంజయ్ ఐదేళ్లపాటు ఎంపీగా ఉండి కరీంనగర్ అభివృద్ధిని కుంటుపరిచారని ఆరోపించారు. ప్రజా పాలన కొనసాగిస్తున్న కాంగ్రెస్ పట్ల ప్రజలు చూపిస్తున్న అభిమానం అమోఘమని, ఈనెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో హస్తం గుర్తుపై ఓటు వేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

# ప్రజా వైద్యాన్ని సద్వినియోగించుకోవాలి

## - జిల్లా వైద్యాధికారి సుమన్ మనోహర్ రావు



గాలిపల్లి పల్లె దవాఖానలో వైద్య శిబిరాన్ని సందర్శించిన జిల్లా వైద్యాధికారి సుమన్ మనోహర్ రావు.

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్ ఇల్లంతకుంట:** కాంప్రహెన్సివ్ హెల్త్ కేర్ కింద పల్లె దవాఖాన ఆయుష్మాన్ భారత్ కింద ప్రభుత్వం అందిస్తున్న 12 రకాల వైద్య సేవలను ప్రజలందరూ వినియోగించుకోవాలని జిల్లా వైద్యాధికారి సుమన్ మనోహర్ రావు ప్రజలను కోరారు. శుక్రవారం మండలంలోని గాలిపల్లి పల్లె దవాఖాన లో దంత వైద్య శిబిరం నిర్వహించగా జిల్లా వైద్యాధికారి సందర్శించారు. ఈ సందర్భంగా 60 మంది కి దంత వైద్యానికి సంబంధించిన రుగ్మతలకు డాక్టర్ సారా చెకప్ చేశారు, మందులు అవసరం ఉన్న వారికి మందులు ఇచ్చి శస్త్ర చికిత్సలు అవసరమున్న వారికి జిల్లా ఆస్పత్రికి రేఫర్ చేయడం జరిగినది. ఈ ఫ్రీసర్ వైద్య శిబిరంలో జిల్లా అదనపు వైద్యాధికారి డాక్టర్ వసంతరావు, ప్రోగ్రామ్ ఆఫీసర్ నయీం జహ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పల్లె దవాఖాన డాక్టర్ రమేష్, ఎన్.హెచ్.ఓ ఆంజనేయులు, హెచ్.ఎస్ శోభారాణి, ఏఎన్ఎం బిఆర్ సులోచన, కవిత, ఆశా కార్యకర్తలు లక్ష్మి, సరిత, భారతి, రాజమని, అనిత, గ్రామస్తులు పాల్గొన్నారు.

# చివరి గంటలు ప్రచారంతో హోరెత్తుతున్న ప్రాంతాలు



**హైదరాబాద్, మే 10:** పార్లమెంట్ ఎన్నికల ప్రచారానికి మిగిలింది ఇక కొన్ని గంటలే..? ఈ నెల 13వ తేదీన లోక్‌సభ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో ఎన్నికల ప్రచా రం 11వ తేదీ సాయంత్రం ఐదు గంటలతో ముగియనుంది. ఈ గంటల వ్యవధిలో అన్ని పార్టీల నాయకులు తమ ప్రచారాన్ని మరింత ఉధృతం చేశారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ప్రతి గ్రామం, పట్టణం మైకులతో హోరెత్తుతోంది. ప్రధాన పార్టీల అభ్యర్థులు వివిధ వాహనాలను ఏర్పాటు చేసుకొని డీజే మోతలతో వివిధ రకాల పాటలను ప్రచారం చేస్తున్నారు. ప్రతి గ్రామం, మున్సిపాలిటీల్లో తిరుగుతూ ప్రజలకు పాటల ద్వారా అభివృద్ధిని వివరిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే మూడు ప్రధాన పార్టీలు బహిరంగ సభలు, రోడ్ షోలతో హోరెత్తిస్తున్నాయి. ఆయా పార్టీల నాయకత్వం రోజుకు రెండేసి నియోజకవర్గాలను చుట్టేస్తూ బలమైన వర్గాలే లక్ష్యంగా హామీలు గుప్పిస్తున్నాయి. మరోపక్క గడువులోగా అధిష్టాన పెద్దలతో బహిరంగ సభల నిర్వహణ ద్వారా ఓటర్లను తమ వైపు తిప్పుకొనే వ్యూహాలను అన్ని పార్టీలు అమలు చేస్తున్నాయి. ఇప్పటికే కాంగ్రెస్, బి జెపి, బిఆర్ఎస్ అధినేతలు అన్ని జిల్లాలో పర్యటిస్తూ ప్రచారాన్ని ఉధృతం చేయగా, గడువు దగ్గర పడుతుండటంతో ప్ర ధాన పార్టీలైన కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ అభ్యర్థులు తమ ప్రచారంతో హోరెత్తిస్తున్నారు. ఉదయం నుంచి రాత్రి పొద్దుపోయే వరకూ నిత్యం సమావేశాలతో బిజీబిజీగా ఉంటున్నారు. నిత్యం ఓటర్లను కలవడానికి అభ్యర్థులు ఉదయం నుంచే తిరుగుతున్నారు. ఎండలు మండుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో గ్రామాలు, పట్టణాల్లో ద్వితీయ శ్రేణి నాయకులతో ప్రచారం చేయిస్తున్నారు. అలాగే రాత్రి సమయాల్లో మున్సిపాలిటీల్లో ని ప్రధాన కూడళ్లలో కార్నర్ మీటింగ్‌లు పెడుతూ అభ్యర్థు లు ఓట్లను అభ్యర్థిస్తున్నారు. ఇప్పటికే జిల్లాలో ప్రధాని నరేంద్రమోడీ, సిఎం రేవంత్‌రెడ్డి, మాజీ సిఎం కెసిఆర్ వారివారి పార్టీలఅభ్యర్థులకు మద్ధతుగాపలుసార్లు ప్రచారం నిర్వహించారు. సమయం దగ్గరపడిన కొద్దీ అభ్యర్థులందరూ ప్రజాక్షేత్రంలోనే ఉంటున్నారు. పలు నియోజకవర్గాల్లో ద్వితీయ శ్రేణి నాయకులు సైతం ప్రచారంలో పాల్గొనడం విశేషం. ఉదయం 5 గంటల నుంచి రాత్రి 10గంటల వరకు ప్రధాన పార్టీల అభ్యర్థులు ఓటర్లను కలుస్తూ ఓట్లు అభ్యర్థిస్తున్నారు. ప్రతి ఇంటికి వెళ్లి తమకు మద్ధతు ఇవ్వాలని వారు కోరుతున్నారు. బిఆర్ఎస్ అభ్యర్థి గతంలో వారు చేసిన అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్తూ ప్రజల మద్దతు కూడగట్టుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. ఇక కాంగ్రెస్ అభ్యర్థి పార్టీ ఈ నాలుగు నెలల్లో అమలు చేస్తున్న ఆరు గ్యారంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తున్నారు. బిజెపి అభ్యర్థి కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరిస్తూ ప్రజల్లోకి వెళ్తున్నారు. ప్రతి పార్టీ కార్యకర్తలు, నాయకులు ఇంటింటికీ తిరుగుతూ కరపత్రాలు పంపిణీ చేయడంతోపాటు, తమకే ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థిస్తుండడం విశేషం. ఒకరిని మించి ఒకరు ప్రచారం చేస్తూ ప్రతి నిమిషం ప్రజల్లోనే గడుపుతూ అభ్యర్థులు ప్రజా క్షేత్రంలో ఉంటున్నారు. ఎండలతో ఉష్ణోగ్రతలు పెరిగి సభలు, ప్రచార కార్యక్రమాలకు ఇబ్బందిగా మారడంతో సభలు, సమావేశాలకు జనసమీకరణ, నిర్వహణ అభ్యర్థులకు కష్టతరంగా మారింది. ఇన్ని రోజులుగా ఉదయం వేళల్లో ప్రాంగణాల్లో సభలను అభ్యర్థులు నిర్వహించుకుంటూ వచ్చారు. ప్రచారానికి గడువు దగ్గర పడుతుండటంతో సాయంత్రం రోడ్ షోలు నిర్వహిస్తున్నారు. చీకటి పడ్డాక ప్రచార సమయం ముగిసే వరకు అభ్యర్థులు గ్రామాల్లో పర్యటిస్తున్నారు. గడువు దగ్గరపడే కొద్దీ ఎండను దృష్టిలో పెట్టుకొని ఉదయాన్నే రోజువారి ప్రణాళిక మేరకు ఆయా గ్రామాలకు వెళ్లి ఉపాధి కూలీలు, రైతులను కలుస్తున్నారు. ఓటర్లపై ప్రభావం చూపే అంశాలపై దృష్టి పెట్టాయి. బలాన్ని పెంచుకొనే క్రమంలో ఇతర పార్టీల్లో అసంతృప్తులకు గాలం వేస్తూ చేరికలను ప్రోత్సహిస్తున్నాయి. బలమైన సామాజికవర్గాల్లో పెద్ద మనుషులను మూడు పార్టీల అభ్యర్థులు కలుస్తూ అంతర్గత సమావేశాలు నిర్వహిస్తున్నారు.

# హాయ్ కాంగ్రెస్ అంటున్న టీపీసీసీ

**హైదరాబాద్, మే 10:** లాస్ట్ రౌండ్ ఎన్నికల ప్రచారం విస్తృతంగా చేయాలని టీపీసీసీ అనుబంధ సంఘాలన్నింటికి సూచించింది. ఎన్ఎస్‌యూఐ, మహిళా కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్, ఎన్నారై సెల్స్, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, వికలాంగుల విభాగాలతో పాటు అన్ని కుల సంఘాలు, ఫెడరేషన్లు ఎన్నికల క్యాంపెయిన్ పాల్గొనాలని పేర్కొంది. చివరి మూడు రోజుల్లో అన్ని గ్రామాలను చుట్టేయాలని టీపీసీసీ ఆదేశాలిచ్చింది. ఇంటింటికి 'హాయ్ కాంగ్రెస్' పేరిట ఎన్నికల ప్రచారం జరగాలని నొక్కి చెప్పింది. జిల్లా కమిటీలతో సమన్వయమై, ఎక్కడికక్కడ గ్రామాలన్నీ కాంగ్రెస్ మయం చేయాలని అన్ని జిల్లాలకు సూచనలు ఇచ్చారు. వార్ రూమ్ నుంచి యాక్షన్ ప్లాన్ జిల్లా నేతలకు చేరింది. ప్రచారంతో పాటు పోల్ మేనేజ్‌మెంట్, కో ఆర్డినేషన్, నేతల మధ్య విబేధాలు రాకుండా జగ్రత్త పడాలని టీపీసీసీ కోరింది. ఇందుకోసం కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగాలన్నింటి నుంచి జిల్లాకు ఒకరు చొప్పున మానిటరింగ్ చేయాలని స్పష్టం చేసింది. ఇంత కాలం ప్రచారం చేసింది ఒక ఎత్తయితే.. చివరి మూడు రోజుల ప్రచారం సత్ఫలితాలను తీసుకురావడంలో మేలు చేస్తుందని టీపీసీసీ కీలక నేతలు అనుబంధ సంఘాలకు వివరించారు.

# వన్ మ్యాన్ ఆర్మీ




**హైదరాబాద్, మే 10:** రేవంత్ రెడ్డి.. ఇంట్రడక్షన్ అవసరం లేని వ్యక్తి. కాకలు తీరిన కేసీఆర్‌ను మట్టికరిపించి తెలంగాణ పాలన పగ్గాలు అందుకున్న నేత. ఇప్పుడు తన ఫోకస్ బీజేపీపై పెట్టారు. నేషనల్ వైడ్‌గా ఇప్పటికే తన ఇంపాక్ట్‌ను చూపిస్తున్నారు. రిజర్వేషన్ల అంశంతో ఏకంగా ప్రధాని మోడీనే దిగొచ్చేలా చేస్తున్నారు రేవంత్ రెడ్డి. నిజానికి రేవంత్ రెడ్డి విపక్షంలో ఉన్నప్పుడే అప్పుడు అధికార పార్టీగా బీఆర్ఎస్‌ను నేలకు దించారు. ఇప్పుడు అధికారంలో ఉన్నారు.. అందులోనూ పీసీసీ చీఫ్ కూడా ఆయనే.. మరి ఆయన ఆధ్వర్యంలో జరుగబోయే లోక్‌సభ ఎన్నికలు అంటే మాములుగా ఉండదు కదా.. ప్రస్తుతం అదే జరుగుతుంది.. పక్కా వ్యూహంతో ఆయన ఎన్నికల్లో ముందుకు వెళుతున్నారు. బీజేపీ వైఫల్యాలలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో సక్సెస్ అవుతున్నారు. దానికి బెస్ట్ ఎగ్జాంపుల్ గాడిద గుడ్డు కాన్సెప్ట్..విన్నారుగా.. కాస్త ఫన్నీగా ఉన్నా.. తాను ఏం చెప్పాలనుకుంటున్నారో ప్రజల్లోకి ఈజీగా తీసుకెళ్లే వ్యూహం ఇది. గాడిద గుడ్డు పెడుతుందా? పెట్టదు కదా.. ఇదేంత నిజమో.. బీజేపీకి తెలంగాణను అభివృద్ధి చేసింది కూడా అంతే నిజం అంటున్నారు రేవంత్..ఇక మరికొన్ని విషయాల్లో సూటిగా నేరుగా.. కుండబద్ధలు కొట్టేస్తున్నారు రేవంత్ రెడ్డి. దీనికి బెస్ట్ ఎగ్జాంపుల్ రిజర్వేషన్ల అంశం. నిజానికి కాంగ్రెస్ కేంద్ర పెద్ద పెద్దల కంటే.. రిజర్వేషన్ల విషయంలో బీజేపీని నిలదీసింది మాత్రం రేవంత్ రెడ్డే అనే చెప్పాలి. ఆయన ఇస్తున్న స్పీచ్‌ల్లో బీజేపీ గెలిస్తే రిజర్వేషన్లు రద్దు అవుతాయి. అనే అంశం తప్పక ఉంటుంది. ఆయన చేసే విమర్శలు, ఆరోపణలకు రాష్ట్ర నేతలు ఇచ్చే సమాధానాలు ఏ మాత్రం సరిపోవడం లేదు. ఎందుకంటే ఆయన పక్కా ఆధారాలతో మాట్లాడుతున్నారు. గతంలో బీజేపీ ఏం చేసిందో పర్ఫెక్ట్‌గా డాక్యుమెం?టస్‌తో చూపిస్తున్నారు. దీంతో బీజేపీ నేతల గొంతుల్లో పచ్చి వెలక్కాయ పడ్డట్టుగా తయారైంది పరిస్థితి. రేవంత్ చేస్తున్న విమర్శలకు ఇప్పుడు ప్రధాని మోడీ ఏకంగా సమాధానాలు చెప్పుకుంటున్నారు. ఎట్ ది సేమ్ టైమ్.. ఏకంగా రేవంత్‌ను టార్గెట్ చేస్తూ విమర్శలు చేస్తున్నారు. దీన్ని బట్టి చూస్తే బీజేపీ పెద్దల దృష్టి.. రేవంత్‌ను కంట్రోల్ చేయడంపై పెట్టినట్టు కనిపిస్తోంది. రేవంత్ పేరు ఎత్తకుండా ఆయనను విమర్శలు చేస్తున్నారు ప్రధాని. కానీ రేవంత్ టార్గెట్ మాత్రం ప్రస్తుతం క్లియర్‌గా ఉంది. అది తెలంగాణలో 14 ఎంపీ సీట్లు గెలవడం. మరి ఈ టార్గెట్‌ను రీచ్ అవ్వాలంటే ఏం చేయాలి? పార్టీని బలపరచాలి.. ప్రత్యర్థిని దెబ్బతీయాలి. ప్రజల్లో నమ్మకం పెంచుకోవాలి. ఇప్పుడీవన్నీ చేస్తోంది కాంగ్రెస్ పార్టీ.. వచ్చిన మూడు నెలల్లో చేసింది చెబుతున్నారు. రాబోయే రోజుల్లో చేసేదేంటో చెబుతున్నారు. ఎట్ ది సేమ్ టైమ్.. ప్రధాన ప్రత్యర్థిగా బీజేపీపై నిప్పులు చెరుగుతున్నారు. ఎన్నికల ప్రచారంలో వన్ మ్యాన్ ఆర్మీగా దూసుకుపోతున్నారు రేవంత్ రెడ్డి.. అటు ఇతర రాష్ట్రాల్లో కాంగ్రెస్ తరపున ప్రచారం నిర్వహిస్తున్నారు. గాంధీ కుటుంబ పెద్దల తరపున ప్రచారం చేస్తున్నారు. అదే రోజు మళ్లీ రాష్ట్రంలో రోడ్ షోలు, ర్యాలీలు, కార్నర్ మీటింగ్‌లు, బహిరంగసభలు నిర్వహిస్తున్నారు. మొత్తానికి రాష్ట్రాన్ని సుడిగాలితా చుట్టేస్తూ ప్రచారాన్ని జోరుగా నిర్వహిస్తున్నారు. సీఎంగా సమీక్షలు, సమావేశాలు నిర్వహిస్తున్నారు రేవంత్ రెడ్డి.. అదే సమయంలో పార్టీ అధ్యక్షుడిగా చేరికలు, పార్టీ బలోపేతం, ప్రచారంపై ఫోకస్ చేస్తున్నారు. మొత్తంగా ఆల్‌రౌండర్‌గా అన్ని తానై ముందుకు దూసుకెళ్తున్నారు రేవంత్.. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ పనైపోయింది అన్న సీన్ నుంచి.. తెలంగాణ అంటేనే కాంగ్రెస్ పార్టీ అనే రేంజ్‌కు తీసుకొచ్చారు రేవంత్ రెడ్డి.. అసెంబ్లీ ఎన్నికలకు ముందు కేసీఆర్ ఎత్తులకు పైఎత్తులు వేసిన రేవంత్ రెడ్డి.. లోక్‌సభ ఎన్నికల టైమ్‌లో మరింత ఉత్సాహంతో దూసుకుపోతున్నారు.


# కేసీఆర్‌పై గుర్రుగా కమ్మ లీడర్లు..



**హైదరాబాద్, మే 10:** బీఆర్ఎస్ పార్టీ పట్ల కమ్మ సామాజిక వర్గం ఓటర్లు వ్యతిరేకంగా ఉన్నట్టు ప్రచారం జరుగుతున్నది. కొంత కాలంగా చంద్రబాబు పట్ల బీఆర్ఎస్ అనుసరిస్తున్న విధానమే అందుకు కారణమని తెలుస్తున్నది. జగన్ మళ్లీ అధికారంలోకి వచ్చే చాన్స్ ఉందని ఇటీవల కేసీఆర్ ప్రకటించడాన్ని కమ్మ సామాజిక వర్గం లీడర్లు జీర్ణించుకోలేకపోతున్నట్టు తెలుస్తున్నది. దీంతో లోక్ సభ ఎన్నికల్లో గంపగుత్తగా కాంగ్రెస్‌కు అనుకూలంగా ఓటు వేసే చాన్స్ ఉన్నట్టు ప్రచారం జరుగుతున్నది. కొంత కాలంగా ఏపీ మాజీ సీఎం చంద్రబాబు విషయంలో బీఆర్ఎస్ వ్యవహరిస్తున్న తీరును కమ్మ సామాజిక వర్గం లీడర్లు తప్పుపడుతున్నారు. ఈ మధ్య మాజీ సీఎం కేసీఆర్ ఓ టీవీ చానల్ డిస్కషన్‌లో 'ఏపీలో జగన్ మళ్లీ అధికారంలోకి వచ్చే అవకాశం ఉంది' అని ప్రకటించారు. దీంతో జగన్ గెలుపు కోసం కేసీఆర్ పరోక్షంగా సాయపడుతున్నారనే అనుమానం వ్యక్తం చేస్తున్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కూడా చంద్రబాబుకు వ్యతిరేకంగా పనిచేసిందని గుర్తు చేస్తున్నారుఅసెంబ్లీ ఎన్నికలకు ముందు ఏపీ ప్రభుత్వం చంద్రబాబును అరెస్ట్ చేసింది. ఈ అరెస్టును వ్యతిరేకిస్తూ హైదరాబాద్‌లో ఉన్న బాబు మద్దతుదారులు, కమ్మ సామాజిక వర్గం లీడర్లు ఆందోళనకు దిగారు. ఆందోళనకారులను అరెస్ట్ చేసిన బీఆర్ఎస్ ప్రభుత్వం, ఎలాంటి నిరసనలకు అనుమతి ఇవ్వొద్దని నిర్ణయం తీసుకున్నది. ఈ విషయంపై అప్పట్లోనే కమ్మ కుల పెద్దలు సమావేశమై బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా ఓటు వేయాలని నిర్ణయానికి వచ్చినట్టు ప్రచారం జరిగింది. ప్రస్తుత ఎన్నికల్లో ఖమ్మం ఎంపీ సీటును తమ సామాజిక వర్గానికి ఇవ్వాలని కమ్మ లీడర్లు చివరి వరకు కాంగ్రెస్ అధిష్ఠానంపై ఒత్తిడి తెచ్చారు. కానీ, స్థానిక రాజకీయ కారణాలతో ఆ సీటును రఘురామరెడ్డికి కేటాయించారు. ఈ నిర్ణయాన్ని కమ్మ లీడర్లు అందరూ తప్పుపట్టారు. దీంతో ఈ ఎన్నికల్లో ఆ సామాజిక వర్గం లీడర్లు కాంగ్రెస్‌కు సహకరిస్తారా..? లేదా..? అనే అనుమానాలు నెలకొన్నాయి. కానీ బీఆర్ఎస్ వ్యవహరిస్తున్న తీరుతో ఆ పార్టీ అభ్యర్థి నామా నాగేశ్వరరావుకు సపోర్ట్ ఇవ్వకుండా, కాంగ్రెస్ అభ్యర్థి వైపు మొగ్గుచూపుతున్నట్టు టాక్ ఉంది.

# గులాబీ ఓటు బ్యాంకు ఎటూ

హైదరాబాద్, మే 10: లోక్‌సభ ఎన్నికల్లో మూడు ప్రధాన పార్టీలకు ఎక్కువ సీట్లు సాధిస్తామన్న ధీమాతో పాటు అంచనాకు తగినట్టు వస్తాయో రావోననే గుబులు కూడా ఉన్నది. మిషన్–15 టార్గెట్ తరహాలోనే కనీసంగా 14 గెలుస్తామని కాంగ్రెస్ నమ్మకంతో ఉన్నది. డబుల్ డిజిట్ ఖాయమని బీజేపీ ధీమా వ్యక్తం చేస్తున్నది. గతంకంటే ఒక సీటు ఎక్కువే వస్తుందని బీఆర్ఎస్ ఓపెన్‌గానే చెప్తున్నది. మూడు పార్టీలకూ వాటి లెక్కలు ఎలా ఉన్నా అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ బలహీనపడటంతో ఈసారి దాని ఓటుబ్యాంకు ఎటు వైపు? అనే చర్చ రాజకీయ నాయకుల్లోనే కాకుండా సామాన్య ప్రజల్లోనూ వ్యక్తమవుతున్నది. అది కాంగ్రెస్‌వైపు మళ్లుతుందా? లేదా బీజేపీకి అనుకూలంగా ఉంటుందా? పోలింగ్ రోజున ఓటింగ్ ఏ స్థాయిలో ఉంటుంది? స్వతహాగా తాను గెలవలేకపోయినా ఏ పార్టీని గెలిపిస్తుంది..? ఇవీ ఇప్పుడు ముమ్మరంగా జరుగుతున్న చర్చలు. కేంద్రంలో అధికారంలోకి వస్తామంటూ కాంగ్రెస్, బీజేపీలు బహిరంగంగానే చెప్పుకుంటున్నాయి. బీఆర్ఎస్ రాష్ట్రంలో అధికారాన్ని కోల్పోవడమే కాకుండా కేంద్రంలో పవర్‌లోకి వచ్చే అవకాశం లేకపోవడంతో ఆ పార్టీకి ఓటు వేయడంపై ఓటర్లలో రకరకాల చర్చలు జరుగుతున్నాయి. సంస్థాగతంగా ప్రతి గ్రామంలో యూనిట్లు ఉన్నాయని ఆ పార్టీ చెప్పుకున్నా 'అసెంబ్లీ' ఓటమితో నీరసపడ్డ పార్టీ కేడర్.. మరింత డీలా పడిపోయింది. ముగ్గురు సిట్టింగ్ ఎమ్మెల్యేలు ఇప్పటికే కాంగ్రెస్‌లో చేరిపోగా మరికొద్దిమంది ఎమ్మెల్యేలు టచ్‌లో ఉన్నట్టు వస్తున్న వార్తలు కేడర్‌ను గందరగోళంలోకి నెట్టింది. ఐదుగురు సిట్టింగ్ ఎంపీలు కాంగ్రెస్, బీజేపీలలో చేరిపోయారు. పార్టీ సెక్రటరీ జనరల్ కే.కేశవరావు సైతం కాంగ్రెస్‌లోకి వెళ్తున్నట్టు చెప్పేశారు. జీహెచ్ఎంసీ మేయర్‌గా ఉన్న గద్వాల్ విజయలక్ష్మి (కేకే కుమార్తె) ఇప్పటికే చేరిపోయారు. దాదాపు పదేండ్లుగా బీఆర్ఎస్‌కు మద్దతు పలికిన వివిధ సెక్షన్ల ప్రజలు అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌వైపు మొగ్గు చూపారు. లోక్‌సభ ఎన్నికల్లో అది మరింత తీవ్రమై ఊహించని తీరులో ఫలితాలు వస్తాయనేది ఆ పార్టీ నేతల ధీమా. బీఆర్ఎస్ కేడర్ గ్రామస్థాయిలో ఆ పార్టీని వీడి కాంగ్రెస్‌లో చేరడంతో అది ఓట్ల రూపంలో రిఫ్లెక్ట్ అవుతుందని భావిస్తున్నారు. పార్టీలో లాంఛనంగా చేరకపోయినా చాలా మంది గులాబీ ఎమ్మెల్యేలు గ్రౌండ్‌లో కాంగ్రెస్‌కు పరోక్షంగా మద్దతు పలుకుతారనే చర్చలు సరేసరి. చాలా పార్లమెంటు సెగ్మెంట్లలో ప్రధాన పోటీ కాంగ్రెస్ వర్సెస్ బీజేపీ తరహాలో ఉన్నా కొన్నిచోట్ల ముక్కోణపు పోటీ కూడా ఉన్నది. ఇలాంటి




చోట్ల బీఆర్ఎస్ ఓట్లు ఏ పార్టీవైపు మళ్లుతాయన్నది ఆసక్తికరమైన చర్చకు దారితీసింది. బీఆర్ఎస్ కచ్చితంగా గెలుస్తుందనే అభిప్రాయం ఆ పార్టీ కేడర్‌లో ఆశించిన స్థాయిలో లేకపోయినా కేసీఆర్, కేటీఆర్ మాత్రం గతంలో గెలిచిన తొమ్మిది స్థానాలకంటే ఒకటి ఎక్కువే వస్తుందని అంటున్నారు. బీఆర్ఎస్ ప్రస్థానం రాష్ట్రంలో కనుమరుగైపోయినట్టేనని, లోక్‌సభ ఎన్నికల తర్వాత ఆ పార్టీ భూస్థాపితం అయిపోతుందంటూ బీజేపీ నేతలు ఓపెన్‌గానే చెప్తున్నారు. లోక్‌సభ ఎన్నికల్లో ఆ పార్టీకి పడాల్సిన ఓట్లన్నీ కేంద్రంలో మళ్లీ మోడీ పవర్‌లోకి వస్తున్నారనే అంచనాతో తమకే పడతాయని కమలనాథులు నమ్ముతున్నారు. అటు కాంగ్రెస్, ఇటు బీజేపీ నేతల అంచనాలు పరస్పరం భిన్నంగా ఉన్నా ఆ పార్టీ(బీఆర్ఎస్) ఓటు బ్యాంకులో చీలిక తప్పదనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది. ఈ ఓటు బ్యాంకు ఏ పార్టీకి మేలు చేస్తుందన్నదే ఇప్పుడు కీలకంగా జరుగుతున్న చర్చ. ఎలక్షన్స్ తర్వాత పార్టీ నిర్మాణం దెబ్బతిన్నదని, ఇది లోక్‌సభ ఎన్నికల్లో ప్రభావం చూపుతుందనే నిర్ధారణకు ఆ పార్టీ నేతలు వచ్చారు. నివారణ చర్యలపై పార్టీ దృష్టిపెట్టింది. ఎన్నికల్లో సొంతంగా గెలవలేకపోయినా ఇతర పార్టీల గెలుపోటములపై ప్రభావం చూపుతుందన్న మాట కూడా ఆ పార్టీ నేతల నుంచే వినిపిస్తున్నది. ఇలాంటి పరిస్థితుల్లో క్రాస్ ఓటింగ్ ఏ మేరకు జరుగుతుంది? అది ఎలాంటి చేటు తెస్తుంది.? ఏ పార్టీకి కలిసొస్తుంది..? ఇలాంటి చర్చలే ఇప్పుడు కీలకంగా మారాయి. పోలింగ్ అయిపోయిన తర్వాత మూడు వారాల పాటు కౌంటింగ్ కోసం వెయిట్ చేయాల్సి ఉంటుంది. పోలింగ్ పర్సెంటేజీ, ఓట్లు పోలైన సరళి లాంటి అంశాల ఆధారంగా ఎగ్జిట్‌పోల్స్ అంచనాలు బహిర్గతం కావడానికి ముందే పార్టీలు ఒక స్పష్టతకు వచ్చే అవకాశమున్నది. పోలింగ్ పర్సెంటేజీ పెరిగితే ఏ పార్టీకి అనుకూలం..తగ్గితే ఏ పార్టీకి చిక్కులుంటాయి?